# పట్టుపడిన రావు

**కుమారి శారద**

ఆరోజు వ్యాపారం మందగొడిగా ఉంటే వెంకటరత్నం తన షాపులో కూర్చుని తీరుబడిగా ఆరోజు పత్రిక తిరగేస్తున్నాడు. ఇంతలో మెట్లమీద చప్పుడు విని అటువైపు చూశాడు. సుమారు ముప్ఫై ఐదు ఏళ్లుంటాయి ఆజానుబాహు విగ్రహము, కళ్లు చికిలిస్తూ అతనివైపే చూస్తూ లోపలికి వస్తున్నాడు.

"ఓరి! నువ్వట్రా రాముం!" అంటూ సంభ్రమాశ్చర్యాలతో వెంకటరత్నం ఒక్క గంతులో అతన్ని సమీపించి చేయిపట్టుకుని కుర్చీ దగరకు తీసుకొచ్చాడు.

"ఆ! నేనే!" అంటూ రామారావు కుర్చీలో కూర్చున్నాడు.

వెంకటరత్నం ఇంకా తేరుకోలేదు. నోరు తెరుచుకొని రామారావును ఆపాదమస్తకము పరిశీలిస్తున్నాడు.

"పదిహేను సంవత్సరాలయింది నిన్ను చూసి. చాలా మారిపోయినావు. కాని ఈ నోరుమాత్రం మారలేదు" అన్నాడు రామారావు ఆ గదిని పరిశీలనగా చూస్తూ.

"బసవయ్య తన యింటిని మన రావుకు అమ్మానంటే ఎవరో అనుకున్నా. నువ్వని అసలు తట్టలేదు అయితే ఎంతో మాట గట్టావన్నమాటే"

"ఆ! ఫరవాలేదు. ఈ చివరి రోజులు సుఖంగానే గడిచిపోతాయి"

"చివరిరోజులు!"

"ఆ! కాకేం. వలభయ్యో పడి దగ్గర పడింది." అన్నాడు రావు గంభీరంగా.

"నీవసలు మారలేదు. వలభై ఏళ్ళంటే నమ్మరెవరూ. కొత్త పెళ్లాం బిడ్డలు వచ్చేదాకన్నా ఆగు"

"అయితే ఇల్లు సర్దుకోవడానికి నాకేమన్నా సహాయం చేస్తావా? లేదా? ఇంతవరకూ నాదంటూ ఏమీ లేదు. అంగుచేత ఆ ఇంటిని ఎట్లా ఉంచాలో నాకేమీ తెలీదు"

"నా చేతనయినంతా చేస్తాను. కాని తొందరపడి అంత సామాను ఇప్పుడే కొనకు. తీరా నీవు పెళ్లిచేసుకుంటే ఆవిడగారికి నచ్చకపోవచ్చు"

రావు నవ్వి "నేనేం పెళ్ళి చేసుకోవటంలేదు." అన్నాడు నమ్మకంగా.

"అయితే రామలక్ష్మిని ఇంతవరకూ చూశావా? లేదా?"

రావు ముఖం కొద్దిగా ఎఱ్ఱబడింది. "లేదు. ఎందుకు?" అన్నాడు.

"ఇంకా అవివాహితగానే ఉంది"

"ఉంటే ఏం? నాకేం సంబంధం?"

"అహ! ఏం లేదు, నేను—"

"అయితే?"

"నేను—అదికాదు. నీకు పెళ్ళిచేసుకుందుకు స్తోమతులేదని, అందుకే నువ్వు ధనార్జనకు ఉత్తరాదివైపుకు పారిపోయావని అనుకున్నారు." అని గొణిగాడు వెంకటరత్నం.

"అబ్బాయి అమ్మాయిల సంగతేనా ఎప్పుడు మానినా?" అని తీక్షణంగా చూసి "పదిహేను సంవత్సరాలనాటి సంగతి. ఇప్పుడు ఆవిడనుచూస్తే గుర్తుపట్టలేననుకుంటా. అన్నట్టు వాళ్ళ అమ్మ బ్రతికుందా?" అని పూర్తిచేశాడు రావు

"నిక్షేపంగా" అంటూ వెంకటరత్నం నొక్కిపల్కాడు. "రామలక్ష్మి అచ్చంగా వాళ్ళమ్మలాగా తయారైంది."

రావు భుజాలు కుదించుకున్నాడు.

"వాళ్ళ ఇంటికి వెళ్ళినప్పుడు నువ్వే చూస్తావుగా ఇంతకుముందే ఎందుకు రాలేదా అని ఆశ్చర్యపోతారు."

"ఆశ్చర్యపోతే పోనీ. నిన్ను నేను కలుసుకున్నట్లు చూచాయగా వాళ్ళకు తెలియజెయ్యి. వాళ్ళ మనసులో ఇంకా ఏమైన వత్తిసోహాలుంటే తెలుస్తాయి మెల్ల మెల్లగా ఇతర మిత్రులనుకూడ కలుసుకుంటా. ఇల్లు సున్నము అది కొట్టేవరకూ ఉడిపిలోనే ఉంటా. సరేవస్తా" అంటూ రావు శెలవు తీసుకున్నాడు.

ఇల్లు పూర్తిగా మరామత్తు చేయబడిన తర్వాత ఆ ఇంట్లో ప్రవేశించాడు వెంకటరత్నంతోపాటు మరి కొంతమంది స్నేహితులను టీకి ఆహ్వానించాడు. రావు వెంకటరత్నానికి తన అభినందనములు తెలియజేస్తూ "నీ సహాయమే లేకపోతే ఈ ఇల్లు ఇంత చక్కగా ఉండేది కాదనుకుంటూ" అన్నాడు. "ఆ! దానికేంలే. నిజంగా అన్నీ బాగా అమరినాయి" అంటూ వెంకటరత్నం నలువక్కలూ కలియజూచి అంతా బాగానే ఉంది కాని, గృహ సంరక్షణకు గృహలక్ష్మి తక్కువ" అన్నాడు.

తర్వాత ఐదవ రోజున రామలక్ష్మి, తల్లి నరసమ్మ వచ్చారు. వాళ్ళు వచ్చేటప్పటికి రావు పడకకుర్చీలో పడుకొని సిగరెట్ పొగతో మేఘాలు కల్పిస్తూ ఊహాగానం చేస్తున్నాడు. వాకిట్లో వాళ్ళ గొంతులు విని ఉలిక్కిపడి లేచేసరికి వాళ్ళు గది గడప దగ్గర సాక్షాత్కరించారు. ముఖంమీద చిందర వందరగా పడిన జుట్టును చేత్తో వెనక్కి నెట్టుకుంటూ "రండి రండని" ఆహ్వానించాడు.

నరసమ్మ గదిని, గదిలోని వస్తువులను ఒక్కొక్కటే పరిశీలనగా చూసింది. కూర్చుంటూ మెల్లగా అంది "ఇల్లు చూడ ముచ్చటగా ఉంది. నీవు మా ఇంటికి వస్తావనుకున్నాము కాని పని తొందరలో రాలేక పోయావనుకుంటా. హాటాత్తుగా ఒక్కసారి ఇంటిని రాముడికి చూపి ఆశ్చర్య పరచాలనుకుంటున్నానేమో అని అమ్మాయితో కూడా అన్నాను. కాదుటే రాముడూ?" అని రామలక్ష్మి వైపు తిరిగింది. రామలక్ష్మి అవునన్నట్టు తలూపింది.

నరసమ్మ తిరిగి అందుకుంది "ఇల్లు బాగానే ఉంది కాని ముందుగానే నన్నడిగి ఉంటే ఈ ఖరీదుకే ఇంతకంటె మంచి ఇల్లు చూపించేదాన్ని."

"నాకు ఈ ఇల్లే నచ్చింది. నాకు సరిపోయినట్టుగా అన్ని హంగులూ ఉన్నాయి" అన్నాడు రావు

"అది సరేకాని, నీవు కులాసాగా ఉన్నావా? నిన్ను చూస్తేనే తెలుస్తోందిలే పూర్వమెట్లా ఉన్నావో ఇప్పుడూ అట్లాగే ఉన్నావు. నీవింతవరకు ఒక్క ఉత్తరం ముక్కన్నా రాయలేదేం?"

రావు జవాబుకోసం వెతుక్కున్నాడు. చివరకు ఎట్లాగైతేనేమి "నేను వ్రాయటానికి వీల్లేదు. నా భార్య..." అంటూఉండగనే నరసమ్మ అందుకుని "ఏమిటి? నీ భార్యా!" అంటూ ఆశ్చర్యంతో పెద్దగా అరిచింది

రావు ఏమీ తొణకకుండా స్థైర్యంగా "ఆ! నా భార్యకు ఇష్టముండదు." అని పూర్తి చేశాడు.

వరసమ్మ తన గొంతును యథాస్థితికి తీసుకురావటానికి ప్రయత్నిస్తూ "నీకు పెళ్ళయినట్లు వినలేదే! అయితే ఆవిడ ఇక్కడికెందుకు రాలేదు?" అని ప్రశ్నించింది.

"మా ఇద్దరికీ పడలేదు. అది ఒక్క పెంకె మనిషి. అందువల్ల దానినీ, పిల్లలను వదిలేసి వచ్చేశా." అన్నాడు రావు సత్యవ్రతుడులాగా.

"పిల్ల...?" అని ఊరుకుంది వరసమ్మ మిగతాది పూర్తిచేయలేక.

"ఐదుగురు పిల్లల్ని విడిచి ఉండాలంటే మహా బెంగగా ఉంది. అందులో చంటి వెధవని వాడు నేవచ్చేరోజే పారాడటం మొదలెట్టాడు." అన్నాడు రావు గద్గదంగా.

ఇంక మాటలు వినిపించుకొనే స్థితిలో లేదు వరసమ్మ. తనను కూడదీసుకుని లేస్తూ "ఎట్లాగైనా పిల్లలు తల్లి దగ్గర ఉండవలసిన వాళ్ళే. రాముడూ లేమ్మ" అంటూ అడుగులు వేసింది రావు వాళ్ళను వాకిలివరకు సాగనంపాడు వాళ్లు వెళుతుంటే అక్కడే నిల్చుని వాళ్ళని చూస్తూ నవ్వుకున్నాడు. ఇంట్లోకి వస్తూ "ఈ రహస్యం వీళ్ళతోనే ఆగిపోతుందా?" అనుకున్నాడు.

రావు అనుకున్నంతా ఐంది. ఆ వాడ వాడంతా రావు పెళ్ళి గురించి, భార్యాపిలలున్న సంగతీ తెలిసిపోయింది. ప్రతివాళ్లు వచ్చి వాళ్ళ సంగతులు అడిగేవాళ్ళే. చివరకు రావుస్థితి ఎంతవరకు వచ్చిందంటే తన పిల్లల పేర్లను వయస్సుతో సహా కాగితము మీదరాసుకొని కంఠతా పెట్టితే తప్ప వచ్చిన వాళ్ళకు జవాబివ్వటం కష్టమై పోయింది. ఈ సంఘటనతో రావు వరసమ్మ బారినుండి తప్పించుకున్నాడు. ఇప్పుడు స్వేచ్ఛగా రొమ్ము విరుచుకొని ఉల్లాసంగా ఊళ్లో తిరుగుతున్నాడు.

పాపం రావు ఆనందం ఎక్కువరోజులుండలేదు. కృష్ణవేణి ఆ ఊళ్లో స్కూల్లో టీచరుగా ప్రవేశించటంతో రావు పరిస్థితి తారుమారయింది ఆవిడను నాలుగయిదుసార్లు కలుసుకున్నాడు. రెండుసార్లు ఏదో సందర్భంలో మాట్లాడాడు కూడ.

రావు తనస్నేహితుడు వెంకటరత్నంతో ఆవిడను గురించి మొర పెట్టుకున్నాడు. "ఆవిడతో నీకేం సంబంధం?" అని వెంకటరత్నం చివాట్లు వేశాడు.

"కృష్ణవేణిని ప్రేమించానురా"

"ప్రేమా! ఆవిషయం తలంచటానికే నీకు హక్కులేదు."

"ఏం చేత?"

"ఏం చేతేమిటి? పెళ్ళాం బిడ్డలున్నారన్న సంగతి మరిచిపోయావా"?

రావు స్థితి పచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్లైంది. వెంకటరత్నంవైపు కళ్లప్పగించి చూడసాగాడు. కాస్త తెప్పరిల్లి "నేనేం జేయాలిప్పుడు?" అన్నాడు.

"ఏం జేయక్కర్లేదు పెళ్లాం బిడ్డలను పిలిపించుకో. ఎట్లాగైనా పిల్లల బాధ్యతంతా నీదే ఇంక ఆ సంగతి గురించి ఆలోచించుకో."

సరేనంటూ ఆలోచనగా రావు ఇంటి ముఖం పట్టాడు. త్రోవలో అంతా ఆలోచించాడు. ఆ రాత్రి నిద్రలేదు. తన లేని భార్య గురించి ఆలోచిస్తూ. ఆవిడ మరణం ఎట్లాగా అని బుఱ్ఱ బద్దలు గొట్టుకున్నాడు. చివరకు గుండె జబ్బు నిశ్చయించాడు. ఇంకో రెండు వారాల్లో ఉత్తరాది నుంచి వచ్చిన ఉత్తరంవల్ల రావు భార్య హృద్రోగం వల్ల మరణించిన వార్త ఆ పేట కంతా తెలిసి పోయింది. దాని కనుగుణంగానే రావు వాపోయాడు. క్లుప్తంగా కర్మలు కూడ చేశాడు. వెంకటరత్నం పరామర్శకు వచ్చాడు. "చివరకు ఆవిడ శాంతంగానే వెళ్ళిపోయింది." అన్నాడు రావు గంభీరంగా.

"నీవే ఆవిడను చంపావని నా నమ్మకం" అన్నాడు మిత్రుడు. రావు అదిరి పడ్డాడు

"అంటే నీవు ఆవిడను వదిలేయటం వల్ల గుండె పగిలి చనిపోయిందని నా ఉద్దేశం!"

రావు నెమ్మదిగా శ్వాస తీసుకున్నాడు.

"ఇంక ఇప్పుడు పిల్లల సంగతి చూడు. వాళ్లను ఇక్కడికి రప్పించే యత్నం చెయ్యి" అన్నాడు తిరిగి వెంకటరత్నం దృఢంగా.

"వాళ్ళు వాళ్ళ అమ్మమ్మ తాతగార్ల దగ్గర ఖులాసాగా ఉన్నారు. నల్గురు మేనమామలు, ఐదుగురు పినతల్లులు."

"అది అట్లా ఉంచు పిల్లలతో నీ ఇల్లు ఎంత కళకళ లాడుతుందో ఆలోచించావా?" అన్నాడు వెంకటరత్నం.

ఒక్క వెంకటరత్నమే కాదు అట్లా సలహా ఇచ్చింది. పరామర్శకు వచ్చినవాళ్లు అంతా అదేమాట అందులో కొంతమంది పిలల సంరక్షణకు ఆయాలను కూడ కుదిర్చారు.

రావు ఇంక లాభం లేదనుకున్నాడు. కృష్ణవేణన్నా తనకు సానుభూతి చూపుతుందనుకున్నాడు. చాలాసార్లు ఆమెను రోడ్డుమీద కలుసుకున్నాడు. రావు తను ఏకాకి నని మొర పెట్టుకున్నాడు. కాని ఆవిడ చిరునవ్వుతో విన్నప్పటికి మరేమి మాట్లాడేది కాదు. ఈ విధంగా రెండు నెలలు గడిచిపోయినై

తర్వాత ఒకరోజున రావువెంకటరత్నాన్ని కృష్ణవేణి దగ్గరకు రాయబారం పంపుదామని నిశ్చయించుకొని మిత్రుడి దగ్గరకు వెళ్లాడు. "ఇది వీలుపడదు. అప్పుడే ఫొటోగ్రాఫరు వెంకట్రావుతో కృష్ణవేణిని నాలుగయిదుసార్లు చూశాను. అతడు నీకన్నా పది సంవత్సరాలు చిన్నవాడు. అదీ కాక బ్రహ్మచారి. కృష్ణవేణి నడివయస్సులోనున్న ఐదుగురు బిడ్డల తండ్రికంటె అతణ్నే వరిస్తుందనుకుంటా" అని జవాబిచ్చాడు.

"ఇక్కడలేరుగా" అని జ్ఞాపకం చేశాడు.

"ఎక్కడున్నా పిల్లల తండ్రి పిల్లల తండ్రే, బ్రహ్మచారి బ్రహ్మచారే."

"ఇదంతా ఎందుకూ? నేనేవెళ్లి అడుగుతాను. కాని ఇంకా కొద్దికాలం ఆగుతాను. కృష్ణవేణి ఆ విగ్రహపుష్టిగాణ్ని పెళ్ళిచేసుకొని తన జీవితమంతా నాశనం చేసుకునే సూచనలు కన్పిస్తే ఆవిడని రక్షించటం నా విధి నేనుకూడా వాళ్ళిద్దర్నీ రెండుసార్లు చూశాను. కాని వాడికింత ఊహ ఉందని కలలోకూడ అనుకోలేదు."

ఈవిషయాన్ని గురించే ఆలోచిస్తూ రాత్రంతా నిద్రపోలేదు రావు మరునటి రోజు ప్రొద్దున్నే లేచి తన అదృష్టాన్ని ఆరోజే తేల్చుకోవాలని దృఢనిశ్చయం చేసుకున్నాడు. సాయంత్రం నాల్గున్నరకి టిప్‌టాప్‌గా డ్రస్సుచేసుకుని స్కూలుముందు కాపలా వేశాడు. కృష్ణవేణి బయటకు రాగానే పల్కరించి ఆవిడ ననుసరించాడు. కొంతదూరం మౌనంగా నడిచారు.

"మేడండి మీతో ఒకమాట చెప్పాలి" అన్నాడు రావు. ఏమిటన్నట్లుగా అతనివైపు చూచింది కృష్ణవేణి

"ఇంక ఈ ఒంటరితనాన్ని భరించలేనండి" అన్నాడు నిరాశగా.

"ఎప్పుడూ అంతేగా" అంది కృష్ణవేణి పొడిగా.

"ఈ వేళ మరీ వేధిస్తోంది"

"అందుకు కారణం నాకు తెలుసు." అంది కృష్ణవేణి మృదువుగా. "రోజంతా పనీ పాటా లేకుండా పనిమనిషి మినహా ఇంట్లో ఒంటరిగా ఉండాలంటే కష్టమే" రావు ఆశగా ఆవిడవైపు ఓరగా చూశాడు.


కలవరపడు స్త్రీలకు



"కుమారి"(మాత్రలు) మరువకండి మీ ఆరోగ్యం రక్షించుటకు చింతఅనవసరం
పెం (సాదా) రు. 3/-
(స్పెషల్) 5/-
ఎక్స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం
Mrs P Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Pauliappan st. Seven wells Madras - 1.

"అదే గనక పిల్లలకేరింతాలతో సంద డిగా ఉంటే వేరుగా ఉంటుంది." అని తిరిగి మొదలు పెట్టింది కృష్ణవేణి రావు ఒక్కక్షణం స్తంభించి పోయాడు. తిరిగి ఆవిడతో నడకసాగించాడు.

"ఇంతకుముందు మీతో ఈ విషయం గురించి నే నెప్పుడూ ప్రస్తావించలేదు. కాని మీ ఒంటరితనానికిగల కారణాన్ని మీరు గుర్తించలేదేమో అని ఇప్పుడు చెప్ప వలసి వచ్చింది."

రావు అగాధంలో పడ్డట్టు ఫీలయ్యాడు.

"పాపం! అభాగ్యులు, తల్లిలేని పిల్లలు" అని కొంతసేపు తటపటాయించి "తండ్రి ఉన్నాకూడా లేనట్టే" అని నిట్టూర్చింది.

రావు అయోమయంలో పడ్డాడు. ఆలో చించే స్థితిలో లేడు. చివరికి మెల్లగా "నేను పెళ్లి చేసుకుంటే?" అన్నాడు.

"మళ్ళీ పెళ్ళా?' అని కృష్ణవేణి ఆశ్చ ర్యపోయింది.

"ఎవరినైనా వచ్చి పిల్లల బాధ్యత చూడ మని ఎట్లా అడిగేది? ఎవరైనా ఐదుగురు బిడ్డల తండ్రిని వివాహం చేసుకుందుకు అం గీకరిస్తారా?"

"ఎందుకంగీకరించగూడదు? అది ఆ స్త్రీ స్వభావంమీద ఆధారపడి ఉంటుంది"

"మాట వరసకి మిమ్మల్ని అడుగుతే?" అనేశాడు రావు తొందరగా.

ఒక్క నిమిషం నిశ్శాంతపోయింది. "నాకు తెలీదు. అది పరిస్థితులమీద ఆధార పడి ఉంటుంది" అంది కృష్ణవేణి తనలో తను మాట్లాడుకుంటున్నట్లు.

"అయితే పిల్లలను పిలిపిస్తాను" అన్నాడు రావు జ్ఞాపకం చేస్తూ.

కృష్ణవేణి జవాబివ్వలేదు. అంతలో కృష్ణవేణి ఇల్లు సమీపించారిద్దరు. తొందరగా తలుపు తీసుకొని లోనికి అదృశ్యమైంది కృష్ణవేణి. చివరకి ఎటు తేల్తుందోనని కలత పడిపోయాడు. ఇంటి ముఖం పట్టాడు. రాత్రంతా జాగారం. తీవ్రంగా ఆలో చించాడు. మొదట సంకోచించినా, పిల్లలను నీళ్లలో ముంచేయటానికి నిశ్చయించు కున్నాడు. వాళ్ల తల్లితోనే వాళ్లను కూడా ముగించేస్తే సరిపోయేదని విచారించాడు.



నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది మేహము
నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరించి
బలము రక్తవృద్ధి కలించును. 20తు
డబ్బీ రు. 3-4-0 పోస్టేజి ఆ 1-1-0
వి. వి. వి అండ్ కో, (ఆయుర్వేద సమాజం)
పెరిదేపి (పోష్టు) — నెల్లూరుజిల్లా

కృష్ణవేణి వేసంగి శెలవులు ముగిసిన తర్వాత తిరిగి వచ్చేటప్పటికి ఇంటి యజ మానురాలివల్ల ఆ విషాద వార్త విన్నది. రావు చాలా దుఃఖములో మునిగి ఉన్నా డని పచ్చి మంచినీళ్ళయినా మూడురోజుల వరకు ముట్టుకోలేదని కూడా వింది.

ఒక వారం రోజుల తర్వాత ఆమె అత డిని రోడ్డుమీద కలుసుకుంది. అతడి ముఖం కళావిహీనంగా ఉంది. ఆమే ముందు పల్క రించింది.

"ఇప్పుడు నా కెవరూ లేరు. నే చచ్చినా బ్రతికినా నాసంగతి పట్టించు కొనేవాళ్లేలేరు." అన్నాడు రావు దీనంగా

కొద్దిదూరం నిశ్శబ్దంగా నడిచారు. కృష్ణ వేణి మెల్లగా అడిగింది. "అసలు అది ఎట్లా జరిగింది."

"వాళ్ళు త్రోవలో ఒకనదిని దాటాల్సి వచ్చిందిట. వాళ్ళెక్కిన పడవ మునిగి పోయింది"

"కూడా ఎవరున్నారు?"

"వాళ్ళ నౌకరు ఉన్నాడు"

"ఈ విషయం మీ కెట్లా తెలిసింది?"

"మా రెండవ మరదలు ఉత్తరం రాసింది. ఆ విడే మా పిల్లలను తల్లిలాగా చూసేది ఈ సంఘటనతో మరి ఆవిడ ఇంక మామూలు మనిషి కాలేదు."

"ఆ ఉత్తరం మీ దగ్గర ఉందా?"

రావు తనను తాను సంబాళించుకొని, "లేదు. ఆ ఉత్తరం తలుచుకుంటే నే వణికి పోయేవాడిని. అందుచేత దాన్ని ముక్క లుగా చించి అవతల పారేశాను."

"నాకు ఆ ఉత్తరాన్ని చూడాలని మహా ఉబలాటంగా ఉంది. నా కొక ఊహ తోస్తోంది. మీ మరదలు మీ పిల్లలను చాలా ప్రేమగా చూస్తోందని మీకు గట్టి నమ్మకమేనా?"

"అసలు ఆవిడ వాళ్ళకోసమే బ్రతికి ఉంది."

"వాళ్ళసలు మునిగిపోలేదని నా నమ్మకం. ఇదంతా కుట్ర." అంది కృష్ణ వేణి హఠాత్తుగా అతనివైపు తిరిగి. రావు ఆమె వైపు నివ్వెరపోయి చూస్తుండి పోయాడు.

"ఇప్పుడర్థమౌతోంది" కృష్ణవేణి తిరిగి మొదలు పెట్టింది. "మీ మరదలు మీ పిల లను ప్రాణ సమానంగా చూసుకుంటోంది. మీ రెప్పుడైన పిల్లలను తీసుకు పోతారని భయపడి ఈ కథ కల్పించింది".

"మా మరదలంత మంచిది ఇంతవరకు పుట్టలేదు." అన్నాడు మనఃక్లేశంతో.

కృష్ణవేణి తల అడ్డంగా ఊపింది. "అందరూ మీలానే మంచివాళ్ళనుకుం టున్నారు. ఇతరెవరైనా అబద్ధం చెప్తు తున్నారంటే, మీరు ఊహించుకోలేరు. ఇంతెందుకూ, మీ రెంత ప్రయత్నించినా ఒక్క అబద్ధంకూడ ఆడలేరని నా నమ్మకం".

నీళ్లలో మునిగిపోతున్నవాడిలా రావు నిరాశతో రెప్ప వేయకుండా ఆవిడ వైపు చూస్తుండి పోయాడు.

"నేననుకొన్నదే నిశ్చయం. మీ మరదలు ఇందులో జయం పొందింది. నా కింకో ఆలోచన కూడా పోతోంది. మీతో మీ పిల్లలు మునిగిపోయారని చెప్పింది. అటాగే వాళ్లతో మీరు చనిపోయారని బహుశ చెప్పి ఉంటుంది. అటువంటి వాళ్ళు ఎంతకైన తెగుదురు".

"ఆవిడ సంగతి అసలు మీకు తెలీదు." అన్నాడు రావు ఇంకేమీ అనలేక.

"అయితే అవచ్చు. కాని ఏది ఎట్లాగైనా ఈ సంగతిగురించి నిర్ధారణగా మనం తెలుసు కోవాలి. అక్కడ మీకెవరైనా స్నేహితు లున్నారా?" అని అడిగింది కృష్ణవేణి

"ఏవో కొద్దిమంది ఉన్నారు" అన్నాడు రావు జాగ్రత్తగా.

"అయితే రండి వాళ్లలో ఎవరికైనా టెలిగ్రాం ఇద్దాం'

రావు తటపటాయించాడు, "ఎందుకూ? నేను ఉత్తరంరాసి కనుక్కుంటానుగా. వాళ్లకు టెలిగ్రాం ఇవ్వటం అంత సబబు కాదు అంత ముంచుకుపోయే దేముం దిప్పుడు? నా ముఖ్య స్నేహితుడు రమేష్‌కి వ్రాసి కనుక్కుంటాను"

"ఉత్తరం రాయటంవల్ల లాభంలేదని తెలుసుకోవాలి మీరు."

"ఎందుకు?"

"ఎందుకంటే, మీ ఉత్తరం అక్కడకు చేరేలోగా, మీ రమేష్ మేడమెట్లుదిగుతూ జారిపడో; భోజనంచేస్తుంటే కొరపోయో, లేక ఇటువంటిదేదో చిలిపి సాకులతో మర ణించాడని అక్కడినుంచి వార్త రావచ్చు" అన్నది కృష్ణవేణి తొణకకుండా.

రావు తన చెవులను తాను నమ్మలేక పోయాడు. మూగవోయి ఆమెవైపు చూచాడు. ఆర్ద్రనయనాలతో కొంటెగా నవ్వుతో తనవైపే చూస్తోంది. తనచేయి చాచి ఆవిడ చెయిని గట్టిగా నొక్కి పట్టి ఆవిడ కళ్ళల్లోకి చూస్తూ "నిన్నొక్క నారిగా పోగొట్టుకున్నానని భయపడి పోయాను కృష్ణవేణీ!" అన్నాడు ఉపశ మనం పొందుతూ.

"పందెజబ్బువల్ల నాలేక మునిగిపోవటం వల్లనా?" అన్నది కృష్ణవేణి సీరియస్‌గా

★

[డబ్ల్యు. డబ్ల్యు. జేకబ్స్ ఆధారం.]